తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి

బుధవారం 01 అక్టోబర్ 2025 | పేజీలు : 8

Follow :


## అక్టోబర్ 2న నాన్ వెజ్ షాపులు

# మూసివేయాలి

### మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంతరెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** అక్టోబర్ 2న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలో మటన్,చికెన్,చేపలు షాపులను బంద్ చేయాలని మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి అన్నారు. ఈ విషయమై పట్టణంలోని మటన్,చికెన్ చేపలు,హొటల్స్ ,బార్స్, రెస్టారెంట్ వారికీ నోటీసులు జారీ చేయుట జరిగిందని తెలిపారు.సంబంధిత షాపుల యజమానులు ఎవరైనా మటన్,చికెన్,చేపలు అమ్మిన తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## ఇంద్రియాల గ్రామంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 30(జనం సాక్షి):** మండలంలోని ఇంద్రియాల గ్రామంలో మంగళవారం క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యువజన నాయకులు, గ్రామ పెద్దలు, క్రాంతి యువజన సంఘ సభ్యులు పాల్గొని డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.




## స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై

# ఎస్సీలకు న్యాయం చేయాలి



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 30 (జనంసాక్షి)** దేవరకొండ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వేషన్ల ప్రకారం రిజర్వేషన్లు అమలు కావడంలేదని, ఎస్సీలకు కేటాయించినటువంటి 15శాతం కేటాయించకుండా అధికారులు నిర్లక్ష్యంగా ఎస్సీల పట్ల వ్యవహరించారని స్పష్టంగా కనిపిస్తా ఉన్నదని ఎస్సీ సంఘాల నాయకులు డాక్టర్ రేకుల రాజారావు, న్యాయవాది ఎర్ర కృష్ణ జంభవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక ఐబి బంగ్లాలో నియోజకవర్గం ఎస్సీ నాయకులు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 243%ం% అమెండ్మెంట్ 73 ప్రకారం ఎస్సీలకు కేటాయించినటువంటి 15 శాతాన్ని తగ్గించి అధికారులు ఎస్సి పట్ల నిర్లక్ష్య వివరించడం అనేది స్పష్టంగా కనిపిస్తా ఉన్నది కావున అధికారులు వెంటనే ఈ యొక్క రిజర్వేషన్లను పునసమీక్ష చేసి ఎలక్షన్ నోటిఫికేషన్ ఇవ్వాలని సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో 1962లో ఎస్సీ నియోజకవర్గంగా ఉన్నటువంటి దేవరకొండ లో ఇప్పటివరకు ఎస్సీలకు సరైన గుర్తింపు లేదని, గత రెండు దశాబ్దాలుగా నియోజకవర్గంలో రాజకీయంగా ఎస్సీలకు సరైన అవకాశాలు ఇవ్వకుండా, రాజకీయంగా సరైన అవకాశాలు కల్పించడం లేదని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా అధికారులు రూల్ అఫ్ రిజర్వేషన్ పాటిస్తూ అందరికీ సమన్యాయం చేయాలని, ఎస్సీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా నేటి నుండి 9వ తారీకు వరకు దశలవారీగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అధికారులు ఎస్సీపై రిజర్వేషన్ పూర్తి స్థాయిలో సమీక్ష చేసి ఎస్సి లకు కేటాయించిన శాతాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసే విధంగా, అమలు చేసే వరకు కూడా మా పోరాటం చేస్తామని తెలిపారు. వెంటనే అధికారులు దీనిపైన పునాసమీక్ష చేసి ఎస్సీలకు సరైన న్యాయం కల్పించాలని కోరారు. ఒకవేళ అధికారులు కనుక ఇట్టి నిర్ణయం పైన వెనక్కి పునసమీక్ష మిగతా 2లో

# పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి




**సూర్యాపేట (జనంసాక్షి):** స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది కొరకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు.జిల్లా ఆరోగ్య శాఖ సహకారంతో జరిగిన ఈ హెల్త్ క్యాంపులో పారిశుద్ధ్య సిబ్బందికి వివిధ రక్త పరీక్షలతో పాటు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలు అందించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి మాట్లాడుతూ పట్టణ శుభ్రత కోసం నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణపై మున్సిపాలిటీకి ప్రత్యేక శ్రద్ధ ఉందన్నారు.వారిని ఆరోగ్యంగా ఉంచడం సమాజ కర్తవ్యమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రమ్య, డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ సుశాంక్, సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎంలు, శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.



# గంజాయి పట్టివేత

### ✧ ఒకరు అరెస్ట్.. పరారీలో మరో ముగ్గురు

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 30 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామ శివారు వద్ద రూ.1,02,46,500 విలువైన 204 కిలోల 930 గ్రాముల గంజాయిని బూర్గంపహాడ్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో పాల్వంచ సీఐ కె.సతీష్ మంగళవారం వివరాలు వెల్లడించారు. ఏపీ రాష్ట్రంలోని చింతూరు నుండి హర్యానాకు హెచ్ ఆర్ 33బి 6330 షిఫ్ట్ కారులో హర్యానా రాష్ట్రానికి చెందిన సంజీవ్ కుమార్ అక్రమంగా గంజాయి తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు బూర్గంపహాడ్ ఎస్సై మేడ ప్రసాద్ తన సిబ్బందితో మొరంపల్లి బంజర గ్రామం వద్ద వాహన తనిఖీల్లో భాగంగా కారును ఆపారు. అనుమానం వచ్చి తనిఖీ చేయగా 204.930 కిలోల గంజాయిని లభించినట్లు తెలిపారు. కారు ఓనర్ అయిన ప్రిన్స్ కుమార్ ఆదేశాల ప్రకారం చింతూరు వెళ్లి అక్కడ ప్రధాన్ ఖారా, లఖన్ హంతాల్ వద్ద గంజాయి లోడ్ చేసుకొని తిరిగి హర్యానా వెళుతుండగా పట్టుబడడం జరిగిందని తెలిపారు. గంజాయితో పాటు వాహనాన్ని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించునట్లు తెలిపారు. ప్రిన్స్ కుమార్, ప్రధాన్ ఖారా, లఖన్ హంతాల్ లు పరారీలో ఉన్నట్లు సీఐ వెల్లడించారు.ఈ సమావేశంలో బూర్గంపహాడ్ ఎస్ఐ మేడా ప్రసాద్, అదనపు ఎస్ఐ నాగభిక్షం, ట్రైనీ ఎస్ఐ దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


స్థానిక సంస్థల ఎన్నికల్లో
బిఆర్ఎస్ పార్టీ
సత్తా చాటాలి 4


## డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో

# అన్యాయం జరిగిందంటూ ఆందోళన





**అశ్వరావుపేట సెప్టెంబర్ 30,(జనంసాక్షి):** అశ్వరావుపేట రాష్ట్రీయ సరిహద్దుల్లోని నందమూరి నగర్ కాలనీ వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయి అంటూ కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తయి నాలుగేళ్లు గడిచినా లబ్ధిదారులకు ఇల్లు కేటాయించక పోవడంతో నిరుపయోగంగా పడి ఉన్న ఇళ్లలో ఉండటానికి నీడ లేని నిరుపేదలు ఆ ఇళ్లలో నివాసం ఉంటున్నారు. రెండు రోజుల క్రితం కొంతమందికి ఈ ఇళ్ళు కేటాయిస్తూ అధికారులు ఉత్తర్వులు ఇవ్వడంతో ఎంపికైన లబ్ధిదారులు ఇల్లు స్వాధీనం చేసుకోవడానికి రావడంతో అప్పటికే అనధికారికంగా ఉన్నవారు ఇళ్ళు ఖాళీ చేసేది లేదని అడ్డం తిరగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. గ్రామ సభ పెట్టకుండా డ్రా తీయకుండా లబ్ధిదారులను ఎలా ఎంపిక చేశారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఒక్కరికి కూడా ఇల్లు రాలేదని వేరే ప్రాంతం వారికి ఇళ్ళు ఎలా కేటాయించారని ఆందోళన చేపట్టారు. 400 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో నిరుపేదలకు ఎంపిక ఈ ఇళ్ళు కేటాయించామని అధికారులు చెబుతుండగా, ప్రభుత్వం కేటాయించిన వారికి ఇళ్ళు ఇవ్వాలని, ఏదైనా సమస్య ఉంటే ఫిర్యాదు చేయాలని పోలీసులు చెబుతూ అధికారులు కేటాయించిన వారికి ఇళ్ళు అప్పగిస్తున్నారు.



# యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్**



**బోనకల్, సెప్టెంబర్ 30,(జనంసాక్షి):** అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాలో చేపట్టిన సమీకృత గురుకులాల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యే లాగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్, మంగళవారం బోనకల్ మండలం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణ పనులను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నిర్మాణ స్థలంలో జరుగుతున్న పనులను మ్యాప్ ప్రకారం పరిశీలించారు. అద్భుతమైన మేధస్సుతో కూడిన మానవ వనరులను అందించడమే యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యమని, ప్రపంచ స్థాయి విద్యా బోధన అందించడమే లక్ష్యంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాల మేరకు నిర్మాణ పనులు ఉండాలని అన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే%శీ%దుకు ఈ స్కూల్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని ఏర్పాట్లు ఉండే విధంగా నిర్మిస్తున్నట్లు, విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సమీకృత గురుకులాలు డిజైన్ చేసినట్లు, ఈ గురుకులంలోనే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆకాడమిక్ బ్లాక్ మార్చి లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని బ్లాకులకు సంబంధించి డ్రాయింగ్ లు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, బోనకల్ మండల తహసీల్దార్ రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపు




**భువనగిరి, సెప్టెంబర్ 30(జనం సాక్షి)** ప్రజల ప్రక్షాన నిలబడి నిరంతరం ఉద్యమిస్తూ గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం పాటుపడుతున్న సిపిఎం అభ్యర్థులను సర్పంచులుగా, ఎంపిటిసిలుగా, జడ్పిటిసిగా గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్, భువనగిరి సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా, మండలలా సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. మండలంలో బస్వాపురం ప్రాజెక్టు పూర్తిచేసి అన్ని గ్రామాలకు కాలువల ద్వారా నీళ్లు అందించాలని, నిర్వాసితులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని, ట్రిబుల్ ఆర్ నిర్వాసితులను ఆదుకోవాలని, గ్రామాలలో లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని, వివిధ గ్రామాల్లో హైలేవల్ బ్రిడ్జిలను కాలువలపై నిర్మాణం చేయాలని నిరంతరం పోరాడుతుంది సిపిఎం అన్నారు. రైతాంగము, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, సంఘటిత ఆసంగటిత కార్మికుల సమస్యల పైన కూడా అనేక పోరాటాలు నిర్వహించినామని అన్నారు. గ్రామాలలో ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ ఇవ్వాలని గ్రామ గ్రామాన పోరుబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చామని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని అందుకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. మండలంలోని అనాజిపురం, హన్మాపురం, చీమలకొండూరు, పెంచికల్ హాడ్, బస్వాపురం, వడపర్తి, ముత్తిరెడ్డిగూడెం, ముస్యాలపల్లి, నమాత్ పల్లి, నందనం సర్పంచులుగా, అనాజిపురం, బస్వాపురం, హన్మాపురం, ముత్తిరెడ్డిగూడెం, వీరవెల్లి, నందనం గ్రామాలకు సంబంధించిన ఎంపిటిసిలుగా, భువనగిరి మండల జెడ్పిటిసిగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్రంగా పోటీ చేస్తున్నామని అందుకు ఆయా గ్రామాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించి గ్రామాల అభివృద్ధికి సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య , పాండాల మైసయ్య, అబ్దులపురం వెంకటేష్, మోటే ఎల్లయ్య, కొండపురం యాదగిరి, కల్లెం లక్ష్మీ నరసయ్య, మధ్యపురం బాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా బతుకమ్మ బహుమతులు

## బతుకమ్మ స్పూర్తితో పోరాటాలు



కారేపల్లి, సెప్టెంబర్30(జనంసాక్షి) : బతుకమ్మ సంబరాలలో భాగంగా ఐద్వా సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు మంగళవారం బహుమతులను అందజేశారు. మాణిక్యారంలో జరిగిన బతుకమ్మ వేడుకలలో బతుకమ్మలను అందగా పేర్చి ఆట పాటలతో అలరించిన మహిళలకు ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి చేతుల మీదిగా బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ తెలంగాణ సంస్కఅతి ప్రతికగా కులమతాలకు అతీతంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తారన్నారు. బతుకమ్మ వేడుకల స్పూర్తితో మహిళల హక్కుల సాధన, వివక్షత, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఉద్యమాలలోకి మహిళలు రావాలని కోరారు. మనువాద సిద్ధాంతాన్ని బీజేపీ సమర్ధిస్తూ మహిళల అణచివేతకు మద్దతు ఇస్తుందన్నారు. మహిళలకు సమాన హక్కులు..., మనువాదానికి వ్యతిరేకంగా ఐద్వా పోరాటాలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా మాణిక్యారం అధ్యక్ష కార్యదర్శులు పోతర్ల సునీత, మేకల స్వరూప, నాయకురాళ్లు మేకల స్వరూపరాణి, బూసరాజు నాగమణి, అజ్మీర సునీత, భవాని, రాజమ్మ, ప్రమీల, విజయనిర్మల, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు నాయకులు వల్లపు లింగయ్య, పోతర్ల నాగేశ్వరరావు, బూసరాజు రామకఅష్ణ, మేకల సురేష్, కుంచారు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఎస్సీలకు న్యాయం చేయాలి

చేయక లేక పోతే వెంటనే ఎస్సీలు నియోజకవర్గం అందరూ కూడా రేపు జరగబోయే ఎలక్షన్ బహిష్కరించడమే కాకుండా ఎస్సీల ఉనికి కోసం ఎస్సీల ఆశాకత కోసం భారీ ఎత్తున సభలు కూడా నిర్వహిస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్సీ సామాజిక నాయకులు నల్ల వెంకటయ్య, ఏకుల సురేష్, చెన్నయ్య,నూనె సురేషు, బిక్షపతి, సైదులు, అశోక్,జితేందర్,టైగర్ జీవా, యాదగిరి, రెవిల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత

## విద్యుత్ ఫ్లోర్ మెన్ ఫ్లోర్ మెన్ జ్ఞాన ప్రకాష్



**మాడ్గులపల్లి సెప్టెంబర్ 30 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మాడ్గులపల్లి మండల కేంద్రంలోని 11/33 కేవి సబ్ స్టేషన్ ఫ్లోర్ మెన్ జ్ఞాన ప్రకాష్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో విజయదశమి దసరా సందర్భంగా విద్యుత్ సిబ్బంది తో కలిసి వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ మురళీమోహన్. లైన్ మెన్ శ్రీరాములు. ఆపరేటర్లు నాగిరెడ్డి, కట్టర్ ,సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడ్ ఎంపిటీసీగా

# కమతం జగదీశ్ రెడ్డి



**గుర్రంపోడు: సెప్టెంబర్ 30 (జనంసాక్షి)** స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయడంతో గుర్రంపోడ్ ఎంపీటీసీ స్థానం జనరల్ మహిళకు రిసర్వ్ కావడంతో అధికార పార్టీ నుండి మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కమతం జగదీశ్ రెడ్డి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. జానారెడ్డి కుటుంబానికి దగ్గరగా ఉండడం,నిత్యం ప్రజలతో మమేకమై ఉండడం,పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారం లేని సమయంలో పార్టీని నమ్ముకొని ప్రజల పక్షాన నిలబడడం ఆయనకు కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు.బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించిన నేపథ్యంలో జనరల్ స్థానాల్లో జనరల్ అభ్యర్థులనే భరిలో దింపే ఆలోచన అధికార పార్టీ చేస్తున్నట్టు సమాచారం.యూత్ కాంగ్రెస్ కి స్థానిక ఎన్నికల్లో 15 శాతం సీట్లు కేటాయించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎంపీటీసీ అభ్యర్థిగా కమతం జగదీశ్ రెడ్డికి టికెట్ దాదాపు ఖరారు ఐనట్టుగా తెలుస్తుంది.

## పోచంపల్లి లో అక్టోబర్ 2న చికెన్, మటన్ షాపులు మూసివేత



పోచంపల్లి, సెప్టెంబర్ 30 (జనం సాక్షి): మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2వ తేదీ గురువారం రోజున పట్టణంలోని చికెన్, మటన్ షాపులు పూర్తిగా మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి మంగళవారం యజమానులకు సూచనలు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. చికెన్, మటన్ షాపుల యజమానులు సహకరించాలని కమిషనర్ కోరారు.

## విద్యుత్ షాక్ సర్క్యూట్కు తో వ్యక్తి మృతి



పెన్ పహాడ్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి) : విద్యుత్ షాక్ సర్క్యూట్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సురభి సైదులు (45) వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చి స్నానం చేసి బట్టలు దండం తీగ పై ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు దండెంతీగకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్కు గురై కిందపడి అపస్మారక స్థితిలో వేళ్ళాడు గమనించిన కుటుంబ సభ్యులు108కు సమాచారం అందించగా అంబులెన్స్ లో సూర్యాపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి తరలించారు పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు మృతుడు వృత్తిరీత్యా గీతా కార్మికుడు వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు మృతునికి భార్య ఇరువురు కుమారులు ఉన్నారు...

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకై అవగాహన కల్పించాలి



కనగల్, సెప్టెంబర్ 30 (జనం సాక్షి) ఓపెన్ స్కూల్ ప్రవేశాలను ఎక్కువ సంఖ్య లో అడ్మిషన్లు జరిగేలా గ్రామస్థాయిలో వి బి కే లు, సిఆర్పిలు విస్తృతంగా ప్రచారం చేపట్టి వారిలో అవగాహన కల్పించడంలో కీలకపాత్ర పోషించాలని మండల స్పెషల్ ఆఫీసర్ వి శ్రీనివాస్ అన్నారు. సార్వత్రిక దూరవిద్య ప్రవేశాల పైగోడ పత్రికలను ఎంపీడీవోకార్యాలయంలో సోమవారం విడుదల చేస్తూ సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి నైపుణ్యత, సంక్షేమ పథకాల అవసరాలలో ఈ సర్టిఫికెట్లు ఎంతో ఉపయోగపడతాయని గుర్తు చేశా రు. ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువును మధ్యలో మానివేసిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి పద్మ, ఎంపీడీవో కే సుమలత, ఎం ఈ ఓ పద్మ, ఏ. పీ. ఎం మై సే శ్వరరావు, కనగల్ హై స్కూల్ హెచ్ఎం, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సృజనా కుమారి, సమన్వయకర్త ఆరూరి జానయ్య, సిఆర్పి పగిడిపాటి ప్రవీణ్, మంజుల, సంపూర్ణ మహిళా సమైక్య విలేజ్ ఆర్గనైజర్లు ఉన్నారు.





## నేరేడుచర్ల ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి,ఇద్దరికి తీవ్ర గాయాలు.

నేరేడుచర్ల( జనంసాక్షి) : అతి వేగంగా వెళ్తున్న కారు అదుపు తప్పి డివైడర్ ఢీకొని ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పట్టణంలో ప్రధాన రహదారిపై మంగళవారం తెల్లవారుజామున 3-15 గంటలకు రోడ్డు ప్రమాదం జరిగింది.ఎస్ ఐ రవీందర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా ,జగ్గయ్యపేట పట్టణానికి చెందిన నిమ్మ తోట తనూజ్ కుమార్,తన స్నేహితులైన నహీమ్,నరహరి,లోకేష్ తో కలిసి గరిడేపల్లి లో ఫోటో ఈవెంట్ కార్యక్రమం మాట్లాడుకుని, మంచినీళ్లు,టీ తాగడం కోసం షిఫ్ట్ డిజైర్ కారులో తెల్లవారుజామున నేరేడుచర్లకు వచ్చారు.టీ షాప్ తెరుస్తున్న నేపథ్యంలో లోకేష్ అక్కడే ఉన్నాడని,కారు యూటర్న్ తిప్పుకొని వస్తానని హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద అతి వేగంగా వచ్చిన కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగిందన్నారు.కారు పల్టీ కొట్టగా,మంటలు చెలరేగి,ఇంజిన్ ఊడిపోయి కొంత దూరంలో పడిపోయిందని,ఈ ప్రమాదంలో నిమ్మతోట తనూజ్ కుమార్ మృతి చెందగా,నహీమ్,నరహరి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయన్నారు. బాధితులను మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కి తరలించి, మృతుడి అన్న తరుణ్ గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు యస్ ఐ తెలిపారు.

## మండల స్థాయి కబడ్డీ క్రీడలు ప్రారంభం



ఆత్మకూరు ఎస్ సెప్టెంబర్30(జనంసాక్షి) : మండలంలోని ఏపూర్ గ్రామం లో దసరా సందర్భంగా దాతల సహకారంతో కబడ్డీ టీం యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కబడ్డీ క్రీడలను మంగళవారం ఆత్మకూరు ఎస్ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగ లింగయ్య, పరికపల్లి వెంకటేష్ , దామిడి రాజు, సానబోయిన సుధాకర్, ఉపేందర్,షరీఫ్,రవి ,నాగయ్య మురళీ తదితరులు పాల్గొన్నారు.

## కులరహిత సమాజం కై ఉద్యమిద్దాం..



కోదాడ, సెప్టెంబర్ 30 (జనం సాక్షి): కుల రహిత సమాజం కొరకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి నరసింహారావు కోరారు.మంగళవారం లాల్ బంగ్లాలో సిపిఐ యంయల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలేస్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152 వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం జరిగింది. అనంతరం నరసింహారావు మాట్లాడుతూ భారతదేశంలో ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి కుల వ్యవస్థ ఉన్నదని ఇది నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ అని పేర్కొన్నారు. ముఖ్యంగా కింది స్థాయి కులాలకు సంబంధించిన ప్రజలు అనేక వివక్షతకు దాడులకు గురవుతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు, వైజ్ఞానిక రంగం అభివృద్ధి చెందిన ఈ కాలంలో కూడా కులం పేరుతో నేటికీ అనేక చోట్ల దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు కుల వివక్షతను రూపుమాపడంలో చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. పాలకులే ప్రజలను కులాల పేరుతో మతాల పేరుతో విభజిస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు. ఈ కుల వివక్షతకు వ్యతిరేకంగా ప్రజలంత చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందని, కుల వ్యవస్థ నిర్మూలనకై పోరాడిన మహాత్మ జ్యోతిబా పూలే లాంటి అనేకమంది మహనీయుల స్ఫూర్తితో ఉద్యమిద్దామని అన్నారు..ఈకార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పోకల మైసయ్య, విజయ్,వీరబాబు కాశీం,చోటు,రవితేజ, కొండయ్య,సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మాధారం గ్రామానికి ఎల్ఈడీ లైట్ల వితరణ

### అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపా - మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్

కారేపల్లి, సెప్టెంబర్30(జనంసాక్షి) : కారేపల్లి మండలం మాదారం గ్రామపంచాయతీకి మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్-ఉమారాణి దంపతులు రూ.15వేల విలువైన రెండు హైలోటింగ్ ఎల్ఈడీ లైట్లను అందజేశారు. మాధారం గ్రామపంచాయతీ పరిధిలోని మాధారం, గోవిందతండా గ్రామాల్లో పండుగల సందర్భంగా వినియోగించటానికి గ్రామస్తుల కోరికతో మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్ లైట్లను అందజేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతుడినైనా నాకు అవకాశం కల్పించటంతో మాధారంను అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపానని తెలిపారు. మరింత సేవకు తనకు ప్రజాశీర్వాదం కావాలనికోరారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు భాగం నాగేశ్వరరావు, పాపినేని సత్యనారాయణ, కిలారి వెంకటేశ్వరావు, మంకిని చిన్న పెద్ద సైదయ్య, తుమోజు రామ్మూర్తి, కాసాని లక్ష్మీనారాయణ, కొల్లి వీరయ్య, కిలారి అప్పారావు, బట్టు సంగయ్య, పాపినేని నాగేశ్వరావు, రావుల నాగేశ్వరరావు, పూనెం ఎర్రయ్య, అజ్మీరా వెంకటేశ్వర్లు, బానోత్ శ్యామలాల్, బట్టు నరసయ్య, గుంపెనపల్లి నరసింహారావు, గుర్రం ప్రభాకర్, కుర్ర శీను, సక్రు తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన పోలీసు అధికారులు



**కారేపల్లి, సెప్టెంబర్30(జనంసాక్షి) :** దసరా సందర్భంగా పెద్దఎత్తున జరిగే జాతరలో ఏర్పాట్ల ను డిప్యూటీ పోలీస్ కమీషనర్ ప్రసాదరావు, అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ తిరుపతిరెడ్డిలు పరిశీలించారు. మంగళవారం కోటమైసమ్మ ఆలయాంను సందర్శించిన వారు జాతర ఏర్పట్లపై దేవదాయశాఖ అధికారులు, ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావులతో చర్చించారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపుపై సమీక్షించారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలని డీసీపీ సూచించారు. జాతరలో నిరంతరం పోలీసు నిఘా కొనసాగుతుందన్నారు. వీరి వెంట సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బైరు గోపి, ఆలయ అధికారులు పగడాల మోహన్కృష్ణ, పర్సా సాయిలలిత్ ఉన్నారు.

## నేటి నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్.



హాలియా, సెప్టెంబర్ 30 జనంసాక్షి : నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాగార్జున సాగర్ ఆధ్వర్యంలో నేటి నుంచి 8వరకు అనుముల గ్రౌండ్ హాలియాలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్ లు తెలిపారు. స్థానికంగా మంగళవారం వారు మాట్లాడుతూ ఎంట్రీ ఫీజు 1,999 వేలు అని,ప్రథమ బహుమతి 1 లక్ష, ద్వితీయ బహుమతి' 70 వేలు, తృతీయ బహుమతి 50 వేలు అని తెలిపారు. అలాగే 32 జట్లకు మాత్రమే అనుమతి ఉందని, ప్లేయర్స్ అందరికి షూ, డ్రెస్ కోడ్ తప్పనిసరి అని..ఫైనల్ కు వచ్చిన టీమ్ లకు జర్సీలు ఇవ్వబడునని, ప్రతి మ్యాచ్ కు మాన్ ఆఫ్ ది మ్యాచ్ షీల్డులు ఇస్తామని నిర్వాహకులు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి



**కోదాడ, సెప్టెంబర్ 30 (జనం సాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం కోదాడ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను మోసగించి సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వం, రైతులను, మహిళలను, నిరుద్యోగులను, సబ్బండ వర్గాలను మోసం చేసిందని విమర్శించారు.స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పని చేసి ఏకాభిప్రాయంతో ఆభర్థులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలకు రేవంత్ చేస్తున్న మోసలను అమలుగాని హామీలను ఇచ్చి మోసగించిన విధానాన్ని అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. అధికారం సాధించాలని గ్రామాల్లో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ అభ్యర్థులను భయపెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారి బెదిరింపులకు భయపడొద్దని అండగా ఉంటానని ఎంతకైనా వెనుకాడభోమని పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందడుగు వేయాలని ప్రజలు అన్నీ గమనిస్తున్నారు ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని రాభోయే రోజుల్లో కెసిఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికలు ఏవైనా బిఆర్ ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మాజీ సర్పంచులు గడుపూడి శ్రీకాంత్, దొంగల లక్ష్మీ నారాయణ, పొట్టా విజయ్ కిరణ్, ముత్తవరపు రమేష్,మాజీ ఎంపీటీసీ గంటా శ్రీనివాస్,మండల నాయకులు దొంతగాని అప్పారావు,బాలేబోయిన వేలాద్రి,అన్నెం వెంకట్ రెడ్డి,జిల్లా బోసుబాబు, ఉదయ్, కుక్కడపు ఖాజా, కంబాల జగ్గయ్య,గాదె వీరారెడ్డి,కాకుమాను కోటిరెడ్డి,గ్రామశాఖల అధ్యక్షులు గుగులోతు చంద్యా, ముడియాల వెంకట్ రెడ్డి,బాలేబోయిన పాపారావు, మద్దాల అప్పారావు, దాసరి వీరబాబు, షేక్ అబ్దుల్ నభీ, దారావత్ వీరు,బట్టు కోటేశ్వరరావు, పోట్ల సతీష్, బాధవత్ బాబు రావు, మండల నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పర్యాటక కేంద్రాలను సందర్శించే అవకాశం జర్నలిస్టులకు కల్పించాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** అహర్నిశలు వార్తల కవరేజీతో మానసికంగా ఒత్తిడికి లోనవుతున్న జర్నలిస్టులకు మానసిక ప్రశాంతత కలిగేలా ఆహ్లాదకరమైన,చారిత్రక పర్యాటక ప్రాంతాలను సందర్శించి అక్కడి విషయాలను తెలుసుకునే విధంగా అవకాశం కల్పించాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కందుకూరు యాదగిరి మాట్లాడుతూ రోజువారీగా జర్నలిస్టులు వార్తల సేకరణలో ఎంతో ఒత్తిడికి లోనవుతున్న విషయాన్ని టూరిజం శాఖ చైర్మన్ కు తెలియజేసినట్లు తెలిపారు. జర్నలిస్టులు తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక కేంద్రాలకు సంబంధించిన చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్, రాష్ట్ర నాయకులు వెంకటాచారి, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దుస్సా చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శివన్నగూడ ఆర్ఎంపీల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం



**మర్రిగూడ, సెప్టెంబర్ 30( జనంసాక్షి)** శివన్నగూడ ఆర్ఎంపీల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం, గ్రామంలో ఆర్ఎంపీ వైద్యుల నిర్లక్ష్యం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ముగ్గురు ఆర్ఎంపీ డాక్టర్లు ఉన్నప్పటికీ సాయంత్రం వేళలో ఒక్కరు కూడా గ్రామంలో అందుబాటులో ఉండడం లేదని ఆరోపిస్తున్నారు. ఉదయం రోగుల వద్దకు వెళ్లి డబ్బులు వసూలు చేసుకుంటూ, సాయంత్రం గ్రామంలో అందుబాటులో లేకపోవడం అలవాటుగా మారిందని తెలిపారు. మంగళవారం గ్రామానికి చెందినపల్లపు యాదయ్య కుమార్తె స్కూటీ నుండి జారి గాయపడిన ఘటనలో తక్షణ చికిత్స కోసం ఆర్ఎంపీ వద్దకు వెళ్ళగా అందుబాటులో లేకపోవడం తో తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు.




## దుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి



**సూర్యాపేట (జనంసాక్షి):** దుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వివిధ వార్డులలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన దుర్గామాత విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు ఆయా కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. తొమ్మిది రోజులపాటు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అమ్మవారి దయతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### రామన్నపేట మండలం జడ్పీటీసీ, ఎంపీపీ సీట్లలో

# మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలి

○ డెబ్బై ఐదు ఏండ్లుగా రిజర్వేషన్ ఫలాలు పొందడం లో మాదిగలు వెనుక బడ్డారు..

○ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసేలా ఎవరు కుట్రలు పన్నిన మాదిగల నిరసన, మాదిగల తిరుగుబాటు తప్పదు

○ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ



రామన్నపేట, సెప్టెంబర్ 30 (జనంసాక్షి): రామన్నపేట మండలం జడ్పిటిసి, ఎంపీపీ సీట్లలో మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మాదిగ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ.. సుమారు డెబ్బై ఐదు ఏండ్ల భారత దేశ చరిత్ర లో ఎస్సీ కులాల్లో మెజారిటీ జనాభా కలిగిన మాదిగ కులం కు జనాభా నిష్పత్తి ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పో తుంటే తెలుగు నేల మీద ఆత్మగౌరవ ఉద్యమం మాదిగ దండోరా (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి)– ఎమ్మార్పియస్ ను మంద కృష్ణ మాదిగ స్థాపించి ముప్పై ఏండ్లుగా ఉద్యమాన్ని గల్లీ నుండి ఢిల్లీ వరకు నడిపిస్తే ఇటీవల సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన తీర్పునిస్తే తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలో వివిధ రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ అమలు అవుతుందని దీని ద్వారా మాదిగలకు న్యాయం జరుగుతుందని భావిస్తున్న ఈ తరుణంలో యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ, జడ్పీటీసీ సీట్లను ఎస్సీ సామాజిక వర్గాలకి రిజర్వ్ చేసినట్లుగా పత్రిక ముఖంగా వార్తలు వస్తున్నాయని, రామన్నపేట మండలంలో ప్రతి గ్రామంలో ఎస్సీ లలో మెజారిటీ సామాజిక వర్గంగా మాదిగలు ఉన్నారు అని ప్రతి పార్టీ కూడా ఇన్ని సంవత్స రాలు రాజకీయ అవకాశాల్లో వెనుకబడిన మాదిగలకు జడ్పీటీసీ, ఎంపీపీ పదవులు దక్కేలా సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మాదిగల ఆవేదన ను ఆత్మగౌరవ కోణం లో చూడాలని, మాదిగల విజ్ఞప్తి ని నిర్లక్ష్యంగా చుస్తే మా ఆవేదన అగ్రహాంగా మారి మాదిగల నిరసనను తిరుగుబాటును చవి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తొలితరం నేత ఈర్లపల్లి మల్లన్న మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు నల్ల స్వామి మాదిగ, పట్టణ ఇంచార్జ్ బొడ్డు శంకర్ మాదిగ,సీనియర్ నాయకులు మేడి రాములు మాదిగ,గాదే సైదులు మాదిగ, నోముల శంకర్ మాదిగ, ముత్యాల లింగయ్య మాదిగ, వంగాల మారయ్య మాదిగ, సండ్ల శేఖర్ మాదిగ, సండ్ల యాదయ్య మాదిగ, లోడి ధనుంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తో రైతు మృతి

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి) :** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అనాజి పురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు దుబని లక్ష్మయ్య (35)తన సొంత వ్యవసాయ పొలములో పని చేస్తూ మోటర్ నడవకపోవడంతో విద్యుత్ వైర్లు సరిచేస్తుండగా పొలంలో మోటార్ కేబుల్ వైర్ అప్పటికే తెగిపడి ఉండటం గమనించక ఆయన తీగ పై ప్రమాదవశాత్తు కాలు మోపడంతో విద్యుత్ సరఫరా జరిగి షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు మృతునికి భార్య, కుమారుడు సాత్విక్ ఉన్నారు. లక్ష్మయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి...





# దుర్గమాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

## రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జగన్మాత దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని డి మార్ట్ సమీపంలోని శ్రీనివాస కాలనీలో సూర్యసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన అమ్మ వారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.తొమ్మిది రోజుల పాటు నియమనిష్ఠలతో జరుపుకునే దేవీ నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, 36వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫారుఖ్, మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, బూర రాములు,మురళీ, మహేష్, రాజేష్,సందీప్, నాగేశ్వరరావు, పృథ్వి, నాగయ్య, సతీష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ రెండవ లైన్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల 17వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన అమ్మవారి విగ్రహం వద్ద దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.గత 17 సంవత్సరాలుగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, మానన్ స్వర్ణసింగ్, గంజి సంతోష్ కుమార్, గోరుగంటి దామోదర్ రావు, బెక్కం వెంకటేశ్వరరావు, వంగవీటి మధుసూదన్, పత్తేపురం లింగయ్య, హేమలత, సునీత, కళమ్మ, లక్ష్మి, జానకి, రేణుక, పద్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో నరసింహస్వామి గుడి మెట్ల దగ్గర శ్రీ స్తంబాద్రి యూత్ అసోసియేషన్ వారు నిర్వహించిన దేవీ నవరాత్రులు సందర్భంగా మంగళవారం మహా అన్నదాన నిర్వహించారు. గత 24 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ యొక్క దేవీ నవరాత్రులు సందర్భంగా 25వ సంవత్సరం సందర్భంగా సుమారు 4000 మందికి అన్నదానం జరిగింది. ఈ యొక్క అన్నదాన కార్యక్రమాన్ని ఖమ్మం ఏసిపి రమణమూర్తి గారి చేతుల మీదుగా ప్రారంభించారు .




# డీఎస్ పి తేజస్వి ని సన్మానించిన తహశీల్దార్, సరోజ పావని

**మాడ్గులపల్లి సెప్టెంబర్ 30 (జనంసాక్షి):**
మండలంలోని తోపుచర్ల,బొమ్మకల్లు, రెవిన్యూ గ్రామపరిపాలన అధికారిణి గా విధులు నిర్వహిస్తున్న లక్కుల్ల తేజస్వి ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలలో డిఎస్ పి గా ఎంపికైంది.మాడ్గులపల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, జాయింట్ సబ్ రిజిస్టర్ సరోజ పావని ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది డిఎస్ పి గానియమితులైన గ్రామపరిపాలన అధికారి లక్కుల్ల తేజస్విని శాలువా కప్పి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ కత్తుల సైదులు,లతో పాటు కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ప్రమాణశ్రీ రెవిన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ధరణి ఆపరేటర్ షమీనా , జూనియర్ అసిస్టెంట్ జానయ్య , రికార్డు అసిస్టెంట్ చంద్ర మౌళి, నాగార్జున, గ్రామ పరిపాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి నాడు జీవహింస చేయరాదు

నేరేడుచర్ల (జనంసాక్షి )
గురువారం నాడు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నేరేడుచర్ల పురపాలక సంఘం పరిధిలోని చికెన్,మటన్ ,చేపలు విక్రయ దారులు ఎవరు కూడా మీ యొక్క షాపుల యందు జీవహింస చేయరాదని,ఎవరైనా ఇట్టి ఆదేశాలను ఉల్లంఘించిన యెడల మీ యొక్క షాప్ ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి పురపాలక సంఘ చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకోనబడును మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి తెలిపారు.



# ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంఆర్టి డీఈ గా అంజయ్య

**ఖమ్మం, (జనం సాక్షి) :**
ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ ఎం ఆర్ టి డివిజనల్ ఇంజనీర్ గా సిరిపురం అంజయ్య మంగళవారం బాధ్యతలు చేపట్టారు . గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్స్ట్రక్షన్ డిఈ గా పనిచేసిన ఈయన మంగళవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎం ఆర్ టి డివిజనల్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి కార్యాలయ సిబ్బంది,డి ఈ హీరా లాల్, ఏడీఈలు ఆనంద్, ఖాదర్ బాబు, బాలాజీ, నాగార్జున, యూనియన్ నాయకులు శాలువతో సత్కరించి అంజయ్యకు అభినందనలు తెలిపారు.



# పరశురాం పరివార్ హిందూ సంస్థ ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 30 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద పరశురాం పరివార్ హిందూ సంస్థ వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా సంస్థ తరపున అనేక హిందూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తున్నామని, మునుముందు కూడా మంచి మంచి కార్యక్రమాలు చేస్తూ ఉంటామన్నారు, ఈ కార్యక్రమంలో సారపాక పట్టణ మహిళా అధ్యక్షురాలు గా తూము దేవి, ప్రధాన కార్యదర్శి గా పెరమసాని వెనీలా, ఉపాధ్యక్షురాలిగా చెని ప్రియాంక ల ఎన్నుకున్నారు. మీ భాద్యతలు మీరు నిర్వర్తించి సంస్థ యొక్క హిందూ కార్యక్రమాల లో చురుకుగా పాల్గొని ఆధ్యాత్మికంగా ముందుకు తీసుకు వెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సాయి కిరణ్ శర్మ, ప్రధాన కార్యదర్శి కరకు ప్రసాద్, పవన్ కళ్యాణ్, జయ, ప్రమీల, భవానీ, ఇందు, లక్ష్మీ, నాగమణి, శ్యామల, వరలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇది రోడ్డా... మురికి కాలవా!!!

**○ చొరవ చూపి పరిష్కరించాలి ○ బహుజన విద్యార్థి నాయకులు కత్తి నాగబాబు?**

**మునగాల, సెప్టెంబర్ 30(జనంసాక్షి):**
సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపించడంతో ప్రజలకు పరేషాన మిగిలింది. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా సీసీ రోడ్లు వేయడం వల్లే తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు మంగళవారం ఒక లేఖలో బహుజన విద్యార్థి నాయకులు కత్తి నాగబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మునగాల మండలం విజయరాఘవపురం గ్రామంలో పారిశుధ్య సమస్య అస్తవ్యస్తంగా తయారైంది. గ్రామంలో మురికి కాలువల నిర్మాణం లేకపోవడంతో ఇళ్లలో నుంచి వచ్చే మురికి నీరు రోడ్లపైనే ప్రవహిస్తుండడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ప్రధాన రోడ్డుపైనే మురికి నీరు పారుతుండడంతో ప్రజలు కాలి నడకన వెళ్లలేక పోతున్నారు. ఈ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్లు వేయడంతో ఇళ్లలో నుంచి వచ్చే మురికి నీటితో పాటు ఇటీవల కురిసిన వర్షం నీరంతా ఒక దగ్గర నిలిచి పోవడంతో రాకపోకలు సాగించడానికి గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు వేసేటప్పుడు సమతలంగా(సమాతరంగా) రోడ్డుకు రెండు వైపుల ఎత్తుగా వేసి మధ్యలో రోడ్డు వంపుగా ఉండడంతో నీరంతా మధ్యలో నిలిపోతోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. రోడ్డు పక్క నుంచి మురికి కాల్వల నిర్మాణం లేక పోవడంతో పారిశుధ్య సమస్య ఏర్పడింది. మురికి గుంతల్లో నీటి నిలువ కారణంగా ఈగలు, దోమలు





విజృంభించి, విషజ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న మురికి గుంతల్లో మట్టి పోసి పారిశుధ్య నివారణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు గ్రామస్థులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎంబిబిఎస్ లో సీటు సాధించిన కార్తీక్



**మధిర సెప్టెంబర్ 30 (జనం సాక్షి):** మధిరకు చెందిన కార్తీక్ కొలగాని మమతా మెడికల్ కళాశాల , ఖమ్మం నందు ఎంబీబీఎస్ సీటు సాధించాడు. వైద్య విద్యలో సీటు సాధించిన కార్తీక్ ని తల్లిదండ్రులు కొలగాని జగన్మోహన్ మాధవి, చెల్లి సాయి దీప అభినందనలు తెలిపారు. కార్తీక్ టెన్త్ క్లాస్ సీబీఎస్ఈ 10/10 జీపీఏ సాధించాడు. అలాగే ఇంటర్మీడియట్ చైతన్య కళాశాల, హైదరాబాదులో చదివి 959/1000 మార్కులు సాధించాడు. మెరిట్ లో ఎంబిబిఎస్ సీటు పొందిన కార్తీక్ ని కుటుంబ సభ్యులు భూసా కోటేశ్వరరావు సుమ, కొలగాని శ్రీనివాసరావు కళావతి, కొలగాని ప్రసాదరావు అరుణశ్రీ, నాయనమ్మ కొలగాని వెంకట రావమ్మ, బంధుమిత్రులు అభినందనలు తెలిపి వైద్య వృత్తిలో అగ్రస్థానానికి చేరుకోవాలని కోరారు.

# కుల రహిత సమాజం కై పోరాడుదాం: సిపిఐ ఎంఎల్ ( న్యూ డెమోక్రసీ)



**టేకులపల్లి, సెప్టెంబర్ 30(జనంసాక్షి):** జ్యోతిరావు పూలే సత్యశోధక సమాజ్ ద్వారా దేశంలో కులరహిత సమాజంకై ఎన్నో పోరాటాలు చేశారని, తను తన సహచరి సావిత్రిబాయి పూలే జీవితాంతం కులరహిత సమాజంకు దోపిడి సమాజానికి వ్యతిరేకంగా పోరాడారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు,ఎ ఐ కె యం ఎస్ జిల్లా నాయకులు భూక్య హర్ష అన్నారు. మంగళవారం టేకులపల్లి లో సత్యశోదక్ 135వ జయంతిని పురస్కరించుకొని వారు మాట్లాడారు. జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ఉద్యమించాలని వారు అన్నారు. దేశంలో పాలక పార్టీలు కుల, మతాలను ప్రోత్సహిస్తూ రాజకీయ లబ్ధి పొందుతున్నాయని వారు అన్నారు.దేశంలో ప్రజలు యువకులు, కార్మికులు మేధావులు పాలకవర్గాల కుల రాజకీయాలను మత రాజకీయాలను అర్థం చేసుకొని కులరహిత సమాజం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో దోపిడీ చేసే వర్గం,దోపిడీకి గురైయే వర్గాలు రెండే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు గుగులోత్ రామచంద్, పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, ఐ ఎఫ్ టి యు టేకులపల్లి ఏరియా అధ్యక్షులు బోడ మంచా,శంకర్,వెంకట రామ్,బోడ మంగిలాల్, ఎట్టి నరసింహారావు, మేకల వినోద్, బుర్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలలో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానం

- మానవ దృక్పథ్యంతో వంద మందికి పైగా బాక్సులు పంపిణీ
- బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జాలే శీను యాదవ్
- గ్రామ యువతి మహిళలకు బహుమతిని అందించారు





**కామేపల్లి,సెప్టెంబర్ 30 (జనంసాక్షి):** కామేపల్లి మండల పరిధిలోని మద్దునపల్లి గ్రామపంచాయతీ యందు దేవి శంకర నవరాత్రి ఉత్సవాలతోపాటు బతుకమ్మ ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న గ్రామ యువతి మహిళలకు బహుమతుల ప్రధానం చేసేందుకు అందరికీ ఆదర్శం ఉండాలని బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ అన్నారు. సోమవారం మద్దులపల్లి గ్రామంలో వైభవంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లోయువతి మహిళలకు గిఫ్ట్ లంచ్ బాక్సులు చేయూత ఇవ్వడం ఆయనకు సరైన ఆదర్శమని ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉండాలని మంచి మనసున్న నాయకుడు వారికి గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు శ్రీను యాదవ్ మానవ దాతృత్వం పట్ల హర్షం వ్యక్తం చేసిన మహిళలు జాలే శ్రీను యాదవ్ చేసే ప్రతి యొక్క సేవలు ప్రజల కోసమేనని అభినందనీయం అని మహిళలు ప్రశంసించారు గ్రామంలో 9 రోజులు పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలతో వైభవంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సుమారు 100మంది మహిళలకు లంచ్ బాక్సులు బహుమతిగా పంపిణీ చేసిన శ్రీను యాదవ్ కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యువకులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు





# సవరించిన జిఎస్టి ప్రకారమే వస్తువులు అమ్మాలి

**చంద్రుగొండ,సెప్టెంబర్ 30( జనం సాక్షి ):** కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ స్లాబుల్లో సంస్కరణలు చేసి పలు రకాల వస్తువుల ధరలను తగ్గించి సామాన్య ప్రజలకు భారాన్ని తగ్గించినా దుకాణదారులు మాత్రం జిఎస్టి రేట్లు ను గానే ఉంచుతూ పాత రెట్ల ప్రకారం అమ్మకాలు చేపట్టి లక్షల్లో లాభాలు పొందుతున్నారని ఈ విషయంలో అధికారులు దుకాణాల వద్ద కొత్తగా సవరించిన రేట్లు కనుగుణంగా జాబితాను ప్రదర్శించాలని బిజెపి మండల అధ్యక్షుడు నల్లమోతు రఘుపతిరావు డిమాండ్ చేశారు. ఈ విషయంలో అధికారులు సైతం షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి సవరించిన జిఎస్టి ప్రకారం దుకాణదారులు అమ్మే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు నిత్యవసరకుల వస్తువులు తోపాటు వ్యవసాయ యంత్రాలు పనిముట్లు ఆటోమొబై వస్తువులు బైకులు కార్లు సిమెంట్ పలు రకాల ఔషధాలు, వైద్య పరికరాలు డయాగ్నటిక్ పిక్స్ లాంటి వస్తువుల ధరలు జిఎస్టి సవరణలో వచ్చాయని వాటికనుగుణంగా దుకాణదారులు అమ్మాలని డిస్ప్లేలో రేట్లు ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మనకి బాత్ జిల్లాకు కన్వీనర్ భోగి కృష్ణ జిల్లా నాయకులు గుగులోతు మోహన్ నాయక్ మండల ప్రధాన కార్యదర్శిలు గుగులోతు రాంబాబు భూక్యా రాంపండు సేవా పక్షం మండల కన్వీనర్ గుగులోతు జ్యోతి నాయక్ కార్యదర్శి మరకాల రవీంద్రారెడ్డి కోశాధికారి జంగా సత్యనారాయణ రెడ్డి నాయకులు రసపుత్ర వందనం రాయల చంద్రరావు రాయల వెంకటేష్ దేవి ప్రసాద్ ఇస్లావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఎలక్ట్రిషన్ కు ఆర్థిక సహాయం



**చంద్రుగొండ, సెప్టెంబర్ 30 (జనం సాక్షి):** ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మొగిలి పువ్వు నాగరాజు ఇటీవల అన్నారం తండా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతని కుటుంబాన్ని పరామర్శించిన చంద్రుగొండ మండల ప్రైవేట్ యూనియన్ ఎలక్ట్రిషన్ కమిటీ సభ్యులు, 16100 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రైవేట్ ఎలక్ట్రిషన్లకు తమ కమిటీ తరఫున ఎల్లప్పుడూ సహాయం అందిస్తామని తెలిపారు. అలాగే, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం కూడా తగిన ఆర్థిక సహాయం అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఆసిఫ్, గౌరవ సలహాదారులు వెంకటాచారి, కాకటి లక్ష్మణ్



**శ్రీ దుర్గ దేవి శరన్నవరాత్రి దసరా పండుగ ఉత్సవాల వేడుకల సందర్భంగా కామేపల్లి మండల పరిధిలోని పరిసర ప్రాంతమైన పండితాపురం గ్రామంలో కొమ్మినేపల్లి శరత్ సెంటర్,కొత్త కాలనీ తిరపయ్య సెంటర్ పలు మండపాలను సందర్శించి కొలువై ఉన్న అమ్మవారిని దర్శించుకున్న మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రత్యేక విశేష పూజలు నిర్వహించారు.**

గ్రామపంచాయతీ ,ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను

# ఆషామాషీగా తీసుకోవద్దు

**○నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**







నల్లగొండ, సెప్టెంబర్ 30(జనం సాక్షి)గ్రామపంచాయతీ ,ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు అనినల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నోడల్ అధికారులతో ఆమె సమావేశమయ్యారు. ఎన్నికల నిర్వహణ విధులకు నియమించబడిన ఉద్యోగుల పూర్తి డేటాను తక్షణమే సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి డిఈఓ బిక్షపతిని ఆదేశించారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అన్ని శాఖల అధికారులకు,సిబ్బందికి విధులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలను సవ్యంగా నిర్వహించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వ వద్దని ఆమె ఆదేశించారు.గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు,శాఖల ద్వారా నిర్వహించే ఇతర పనులను సైతం ఎలాంటి జాప్యం లేకుండా నిర్వహించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా నోడల్ అధికారుల వారిగా వారు చేయవలసిన విధులపై సన్నద్ధతను, కార్యచరణ ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ గ్రామ పంచాయతీ ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు వారి విధులకు సంబంధించి చెక్ లిస్ట్ ను రూపొందించుకోవాలని ,ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తించాలని, ముఖ్యంగా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించి అన్ని కేటగిరీలలో పూర్తి వివరాలతో డేటాను వెంటనే సమర్పించాలని, 20 శాతం ఉద్యోగులు రిజర్వులో ఉండేలా చూడాలని, పోలింగ్ పర్సనల్ కు సంబంధించిన అంశాలన్నీ ముందే చూసుకోవాలని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల విధులకు నియమించ బడిన పిఓ,ఏపిఓ లు అందరికీ శిక్షణ ఇవ్వాలని, ఎన్నికల సామాగ్రీ ని సామాగ్రి నోడల్ అధికారి ముందే తనిఖీచేసు కోవాలని నామినేషన్లకు సంబంధించిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతుల కల్పన ,కౌంటింగ్ ఏర్పాట్లు, కౌంటింగ్ సిబ్బంది నియామకం వంటి వాటిపై సంబంధిత నోడల్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు.స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,జెడ్ పి సి ఈ ఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకు సిపిఎం శ్రేణులు సన్నద్ధం కావాలి

**జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**



రామన్నపేట, సెప్టెంబర్ 30 (జనంసాక్షి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో సిపిఎం అభ్యర్థులను ఆదరించి ప్రజలు గెలిపించాలని, అభ్యర్థుల గెలుపు కోసం సిపిఎం కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు.స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో కూరెళ్ళ నరసింహ చారి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో గత కాలం నుండి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల పక్షాన గొంతుకై పోరాడుతున్న సిపిఎం శ్రేణులను ప్రజలు గ్రామీణ స్థాయిలో ఆదరించి సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, వార్డు సభ్యులుగా గెలిపించాలని కోరారు. ఓటర్లు డబ్బు, మద్యం ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా నిబద్ధతగా ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులను గెలిపిస్తే గ్రామాలు ఆదర్శంగా అభివృద్ధి చెందుతాయని గుర్తు చేశారు. సిపిఎం అభ్యర్థుల గెలుపు కోసం మండల వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని, ఎన్నికలకు సన్నద్ధం కావాలని, క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, మండల కమిటి సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్,బావండ్లపల్లి బాలరాజు,మీర్ ఖాజా అలీ,నాగటి ఉపేందర్,ఎండీ రషీద్, తొలుపునూరి శ్రీనివాస్,వేముల సైదులు,ఆవనగంటి నగేష్,మేడి గణేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ కుమార్,పుట్టల ఉదయ్ కుమార్, గంగదేవి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడంలోనే ఆనందం

**గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు**




**చండూరు, సెప్టెంబర్ 30 ( జనం సాక్షి )** పేదలకు సేవ చేయడంలోనే ఎనలేని ఆనందం ఉంటుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంప తులు అన్నారు. రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో గత సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం మంగళవారం 22 లో నెలకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక గాంధీజీ విద్యా సంస్థల యందు 22 వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శ వంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని, పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి ఎక్కడ లభించదని అన్నారు. అలాగే తమ గాంధీజీ విద్యా సంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్య నందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరి కొండ వెంకన్న గౌడ్, కోడి ప్రీతి, కోడి శృతి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 30,( జనం సాక్షి ):**

స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి పై ప్రిసైడింగ్ అధికారులకు అవగాహన కల్పించేందుకు పట్టణం లోని స్థానిక ఎస్వి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లాస్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య, సైదిరెడ్డి, మండల పరిషత్ సూపరింటెండెంట్ కరుణాకర్ లు బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ చేయాలి, వాటిని ఎన్నికల్లో ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా బాక్సులను ఉపయోగించి శిక్షణ ఇచ్చారు. ఎన్నికలకు సంబంధించిన ఫామ్ - 25 ( బ్యాలెట్ పేపర్ అకౌంట్ ), పోలింగ్ అధికారి డైరీ, పోలింగ్ అధికారి డిక్లరేషన్ లను ఎలా పూర్తి చేయాలి, వాటి ద్వారా ఓటరు ఓటు హక్కును వినియోగించుకునే విధానంపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సహాయ ఎన్నికల అధికారులు ఎంపీడీవో శేషగిరి శర్మ, తహసిల్దార్ సురేష్ కుమార్ లు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు ఎన్నికల ఎన్నికల సంఘం తీసుకువచ్చిన నియమావళి పై అవగాహన పెంచుకొని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మాస్టర్ శిక్షకులు అందించిన సూచనలు సలహాలు పాటిస్తూ ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎం ఈ ఓ బాలు నాయక్ తదితరులున్నారు.

